## 'కష్టకాలంలో ఉపయోగపడుతున్నది'



కేపీహెచ్‌బీ కాలనీ : సీఎం రిలీఫ్ ఫండ్ కష్టకాలంలో పేదలకు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆ దివారం క్యాంపు కార్యాలయంలో మూసాపేట్ డివిజన్‌కు చెందిన పుట్టిగారి అరుణకు రూ.2.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ సహాయపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీ కాలనీ, మే 11: కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్ కోరారు. నేడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజల నుంచి సమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో నేడు ప్రజావాణి యథావిధిగా ప్రారంభమవుతుందని, ప్రజలు స్థానిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. పరిష్కరించుకోవాలని జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు గంగాధర్, వంశీకృష్ణ కోరారు.






# సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తా



కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అపర్ణ ఫామ్ గ్రోవ్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కమిషనర్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



ఆలయ వార్షిక వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్‌ను సన్మానిస్తున్న నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు.

కుత్బుల్లాపూర్, మే11: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అపర్ణ ఫామ్ గ్రోవ్ లో మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి అపర్ణ పామ్ గ్రోవ్‌లో ఎమ్మెల్యే అధికారులతో కలిసి కాలనీలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ మురుగునీటి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపర్ణ పామ్ గ్రోవ్ నందు మురుగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టి శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ కృష్ణా రెడ్డి, కొంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీధర్, ఇరిగేషన్ అధికారులు, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వినోద్, డప్పు కిరణ్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, సీనియర్ నాయకులు షన్ను, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### నల్లగుట్ట లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ వార్షికోత్సవం

దుండిగల్ : గాజుల రామారం డివిజన్, నల్లగుట్ట లక్ష్మీ నర్సింహాస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా కల్యాణ మహోత్సవ పూజల్లో ఎమ్మెల్యే వివేకానంద్ పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అతి ప్రాచీన, మహిమాన్విత స్వయంభు స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎ.ఇంద్రసేనా గుప్తా, యాదగిరి, శ్రీరాములు, సురేశ్, నరసింహ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మాతృమూర్తులకు పాదపూజ

జగద్గిరిగుట్ట : మాతృమూర్తుల త్యాగాలతోనే కుటుంబం, సమాజ ఉన్నతి ఉంటుందని పలువురు కొనియాడారు. మదర్స్ డే సందర్భంగా జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య భవన్‌లో ఆదివారం108 మంది తల్లులకు పాదపూజ చేశారు. మహిళల త్యాగాలు గుర్తుగా ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బండారు హస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పార్శీ ప్రకాశ్ గుప్తా, ప్రతినిధులు తేరాల శ్రీనివాస్, అన్నయ్య గుప్తా, ప్రవీణ్, సత్తయ్య, రజని, మేఘమాల, లత, భాస్కర్ ,రాజయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.





## సైనికుల క్షేమం కోరుతూ..

దుండిగల్ :నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లి క్రాంతి నగర్ లోని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం బీజేపీ నాయకులు భారత సైన్యం, ప్రధాని నరేంద్ర మోదీ క్షేమం, శ్రేయస్సు కోరుతూ పూజలు చేశారు. కార్యక్రమంలో బాచుపల్లి బీజేపీ అధ్యక్షుడు ప్రసాద్ రాజు, నాయకులు గణేశ్, గజ్జెల్లి సంతోష్, ఉదయ్, అజయ్ రెడ్డి, ప్రవీణ్, జమదగ్ని, హరి, ప్రసాద్, దీపక్, శ్రీహరి, సంజీవి, విజయ్, క్రాంతి నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

జీడిమెట్ల : సైన్యానికి వెన్నుదన్నుగా నిలిచి ఐక్యమత్యంతో ఉగ్రవాదంపై పోరాటం చేయాలని బీఆర్ఎస్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్‌లో పెద్దమ్మ, పోచమ్మ ఆశీస్సులుండాలని పూజలు చేశారు. వీర మరణం పొందిన మురళి నాయక్ , సచిన్ యాదవ్ రావులకు ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఆలూరి వెంకట శేషాచారి, వై.రాజ్ గోపాల్ రెడ్డి, పి.వి. భాస్కర్ రెడ్డి, శ్యాం, చైతన్య, ప్రభాకర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, పితాని ప్రసాద్, రాజబాబు,ప్రసాద్, కృష్ణంరాజు, మహేందర్ రెడ్డి శ్రీధర్ ,శ్రీనివాసు, శివప్రసాద్, సోమేశ్వరరావు, ప్రవీణ్, శ్రీహరి గోవిందస్వామి, కిశోర్, శోభ, నాగలక్ష్మి, సంధ్య, విజయ,లక్ష్మి పాల్గొన్నారు.









## వైద్య శిబిరానికి విశేషస్పందన



పరీక్షలు చేయించుకుంటున్న సీఆర్ ఫౌండేషన్ గౌరవ చైర్మన్ డా.కె.నారాయణ

మాదాపూర్, మే 11: ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చంద్ర రాజేశ్వర రావు పాలి క్లినిక్, రోటరీ పోలీపిక్స్ డయాగ్నస్టిక్ సెంటర్, జయంతి హాస్పిటల్, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మాగరిక్స్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ విచ్చేశారు. షుగర్ , హిమోగ్లోబిన్, లిపిడ్ ప్రొఫైల్, మూత్రపిండ పనితీరు, పల్మనరీ ఫంక్షన్, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, దంత సంరక్షణ, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, ఆప్తాల్మాలజీ, ఈఎన్‌టీ, కంటి సంరక్షణ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ గౌరవ చైర్మన్, డా. కే నారాయణ, జనరల్ సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, ఫౌండేషన్ కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర రావు, సీఆర్ పాలి క్లినిక్ డైరెక్టర్, డా.రజని, సీఆర్ పాలీ క్లినిక్ సలహాదారు, ఐఎఫ్సిఏఐ చైర్మన్, డా. బి. రంగారెడ్డి, సీఓఓ విజయ లక్ష్మి, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావేరిక్ అధ్యక్షుడు టి.సురేశ్‌బాబు పాల్గొన్నారు.



## కూచిపూడి ప్రదర్శన

కొండాపూర్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శిల్పారామంలో ఆదివారం సాత్విక రెడ్డి , శ్రావ్య శిష్య బృందం భవ్య, నిత్య, పవన్ శ్రీజ , అనైక, సహస్ర, ఝువనా, గురు ప్రదర్శనలు, శ్రావ్య కూచిపూడి నృత్య రూపకం ఆకట్టుకున్నాయి.



## కార్పొరేటర్ జన్మదిన వేడుకల్లో పార్టీ శ్రేణులు


బాలానగర్ : ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివార శోభన కాలనీ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద కార్పొరేటర్ సతీశ్‌గౌడ్ ఇండియా పాకిస్తాన్ యుద్ధం కారణంగా వేడుకలకు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్‌శ్రేణులు, శ్రేయోభిలాషులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బిక్షపతి, సుదర్శన్ రెడ్డి, సాయినాథ్ గౌడ్, సాగర్, కిరణ్, వీరేశం గుప్తా, కరుణాకర్, ఉమావతి గౌడ్, జ్యోతి గౌడ్, కె రాము ముదిరాజ్, సురేందర్ నాయుడు, అఫ్జల్ పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాల జోరు.. నిబంధనలు బేఖాతరు



బహదూర్‌పల్లిలోని టెక్ మహేంద్ర ఎదురుగా అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న భారీ బహుళ అంతస్తుల భవనం

దుండిగల్, మే11: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేని, అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. డి.పోచంపల్లి, బహదూర్‌పల్లిల్లో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. నిబంధనలను పట్టించుకోకుండా నిర్మాణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు అధికారులే పేర్కొంటున్నారు. పైగా అధికార పార్టీ నాయకుల పేరు చెప్పి, బెదిరింపులకు దిగుతున్నట్లు వాపోతున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డి.పోచంపల్లి పరిధిలో కొందరు జి+2 అంతస్తులకు అనుమతులు తీసుకొని, జి +5,6 నిర్మిస్తున్నారు. సెట్‌బ్యాక్ లు వదలకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. డి.పోచంపల్లిలో భారీ షెడ్లు, కమర్షియల్ షెటర్లు నిర్మిస్తూ అధికార పార్టీకి చెందిన ఓ యువనేత మున్సిపల్ అధికారులపై స్వారీ చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మురికివాడల్లోనూ ఇలాంటి అనుమతులు తీసుకోకుండా ఐదు ,ఆరు అంతస్తుల భవనాలను నిర్మిస్తూ అధికారులకు సవాల్ విసురుతున్నారు. బహదూర్‌పల్లి లోను ఇదే తంతు నడుస్తున్నదని స్థానికులు అంటున్నారు. అధికారులపై నాయకులు ఒత్తిడి తెస్తుండడంతో చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఫలానా నాయకుడి అండ ఉందని, ఎటువంటి చర్యలు చేపడతారో చూస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అధికార పార్టీ నాయకుల కనుసన్నలోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను నియంత్రించే విషయంలో సీడీఎంఏ దృష్టి సారించాలని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



డి.పోచంపల్లిలోని పీఎస్ వెనుక, వాటర్ ట్యాంక్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనం.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి



చర్లపల్లి, మే 11:చర్లపల్లి డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, కృష్ణానగర్, ఎంఆర్ఆర్ కాలనీల్లో నుంచి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యను ఆదివారం జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రాకు ఎమ్మెల్యే వివరించడంతో ఆమె డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను జైళ్ల శాఖ డీజీకి వివరించడంతో ఆమె సానుకూలంగా స్పదించిందని, సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. డ్రైనేజీ సమస్యను హోంశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రవిగుప్తా దృష్టికి తీసుకువెళ్లామనిపేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్‌గౌడ్, గిరిబాబు, నర్సింహ, ఆనంద్‌రాజుగౌడ్, పరుశురాం పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ కల్యాణం

మియాపూర్, ఏప్రిల్ 11: లక్ష్మీ నరసింహా స్వామి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసీ నగర్ లీలాద్రి క్షేత్రంలో ఆలయ వ్యవస్థాపకులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు నిర్వహించారు స్వామివార్ల కల్యాణ వేడుకలు కనుల పండుగగా జరిగాయి . వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ ఎస్ నాయకుడు సతీశ్ రావు, సురభి రమేశ్ రావు పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

### వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవిహిల్స్‌లో పెద్దమ్మతల్లి విగ్రహం, నాభిశిల ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆదివారం భక్తులు పాల్గొన్నారు. వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, సతీశ్‌రావు పూజలు చేశారు.





## ఓల్డ్ బోయిన్‌పల్లి మదర్సాలో ఉచిత క్యాంప్

బాలానగర్, మే 11 : ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ ముస్లిం బస్తీ మదర్సాలో ఆల్ ఇండియా మజ్ను తమీర్ ఈ మిలాత్ సౌజన్యంతో ఉచిత కట్న క్యాంపు నిర్వహించారు. కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలీసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

మేడ్చల్ : పాలీసెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మేడ్చల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఆరుంధతి తెలిపారు. 13న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం1.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. మేడ్చల్లో 8 కేంద్రాలు.. ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల, స్ఫూర్తి జూనియర్ కళాశాల, ఎస్ఎస్ఆర్ జూనియర్‌కళాశాల, హైటెక్ మోడ్రన్ స్కూల్, హైటెక్ మోడల్ స్కూల్, ఆక్స్ఫర్డ్ హైస్కూల్, ఎస్ఎస్పీ హైస్కూల్, ఢిల్లీ వరల్డ్ స్కూల్లో కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులను గంట ముందుగానే అనుమతిస్తామని, ఓఎంఆర్ షీట్ని రెండు వైపులా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. హెచ్బీ పెన్సిల్, ఎరైజర్, బ్లూ లేదా బ్లాక్‌పెన్ వెంటతెచ్చుకోవాలన్నారు. హాల్ టికెట్‌పై ఫొటో ప్రింట్ కాకపోతే పాస్ ఫొటో,ఆధార్ తీసుకురావాలని సూచించారు.

### ఉత్తమ పోలీస్ అధికారిగా
## సీఐ నరసింహరాజు



బాలానగర్, మే 11 : బాలానగర్ సీఐ నరసింహ రాజు ఉత్తమ ఎస్‌హెచ్‌ఓగా ఎంపికయ్యారు. ఈ మేరకు తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో అత్యుత్తమ సేవలందిస్తున్న పదిమంది పోలీస్ అధికారులలో సీఐ నరసింహారాజు ఒకరు కావడం గర్వకారణంగా నిలిచింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో బాలానగర్ ఇన్‌స్పెక్టర్‌కు ఉత్తమ ఎస్‌హెచ్‌ఓ గా స్థానం దక్కడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్నది.

### కూకట్‌పల్లి రైతుబజార్‌లో
## కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 11: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు ( కేజీ – రూపాయలు ) కింది విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 28, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి 13, ఫ్రెంచ్ బీన్స్ 125, క్యారెట్ 25, కాలీఫ్లవర్ 23, దొండ 25, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 21, క్యాప్సికం 47, ఆలుగడ్డ 25, కీర 28, దోసకాయ 18, సోరకాయ 15, పొట్లకాయ 18, కందగడ్డ 80, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 18, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ 9 నుంచి 11, చామగడ్డ 35, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ధరలు నేటి ఉదయం 9 : 30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.